క్లుప్తంగా

నారీశక్తి వందన్‌పై ర్యాలీ



ర్యాలీ చేస్తున్న దృశ్యం

టెక్కలి: నారీ శక్తి వందన్‌పై టెక్కలి పట్టణంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎ.రవిబాబ్జి ఆధ్వర్యంలో స్థానిక విశ్వజ్యోతి డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థినులతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచనల మేరకు నారీ శక్తి వందన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బి.నరేంద్రచక్రవర్తి, ఎస్.లక్ష్మీనారాయణ, డి.కామేశ్వర్‌రెడ్డి, డి.రాజ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



ఓటు ప్రాధాన్యతను వివరిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ పీవో గొల్ల, వలంటీర్లు

టెక్కలి: అర్హత కలిగిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు విశిష్టతను వివరించారు. ఎన్‌ఎస్‌ఎస్ పీవో కె.గొల్ల ఉన్నారు.

బూత్ కమిటీలు కీలకం



సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ ప్రకాష్ తదితరులు

కవిటి: వైఎస్సార్‌సీపీ విజయంలో బూత్ కమిటీల పాత్ర కీలకమని నాయకులు అన్నారు. రాజపురం పంచాయతీలో బూత్ కమిటీల ఏర్పాటు కోసం పార్టీ శ్రేణులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. పార్టీ కేంద్ర పాలక మండలి మార్గదర్శకాల మేరకు బూత్‌కమిటీల్లో మహిళలు, పురుషులతో కూడిన కమిటీలను ఏర్పాటు చేయాలని మండల పార్టీ కన్వీనర్ కడియాల ప్రకాష్ సూచించారు. నాయకులు పి.నేతాజీ, పి.శేఖర్, వై.అశోక్, ఎస్.జానకీరావు, కృష్ణారావు, పీఎం తిలక్, రవిప్రధాన్, మురళి, ధర్మారావు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ కార్యకర్తలు



మంత్రి అప్పలరాజు సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

మందస: సిద్ధిగాం పంచాయతీ శ్రీరాంపురం గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. రాష్ట్ర పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖామంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో వారంతా పార్టీ కండువాలను వేసుకున్నారు. సిద్ధిగాం సర్పంచ్ గున్న రమణ ప్రత్యేక చొరవతో వీరిని పార్టీలోకి తీసుకురాగలిగారు. టీడీపీ సీనియర్ నాయకుడు ఎరుమోక అప్పలస్వామి ఆధ్వర్యంలో వీరంతా పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బడ్డి రుక్మాంగద ఉన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ



భాస్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విజయ

కంచిలి: ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సీనియర్ జర్నలిస్టు రెడ్డి శశిభాస్కర్ కుటుంబాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గణప సింహాచలం, ఉప సర్పంచ్ జలసూత్ర కామేష్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గుమ్మడి చంద్రయ్య, అర్జున్, బి.సూర్యనారాయణ, తాతాజీ, శివాజీ ఉన్నారు.

సమస్యలపై ప్రత్యేక దృష్టి

సోంపేట: గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీవో ఐ.వి.రమణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో మంచినీటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. ఇంటి పన్ను సక్రమంగా వసూలు చేయాలన్నారు. ఈవోపీఆర్డీ వి.వెంకటేశ్వరులు, సోంపేట ఈవో వరప్రసాద్ ఉన్నారు.

మహిళలకు అధిక ప్రాధాన్యం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న పిరియా విజయ

ఇచ్ఛాపురం రూరల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు, పాలకులుగా మారేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇచ్చారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ అన్నారు. బాలకృష్ణాపురం పంచాయతీలో మంగళవారం పర్యటించి మహిళలతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇచ్ఛాపురం నియోజకవర్గం ఆవిర్భావం నుంచి ఇంతవరకు ఒక్క మహిళ కూడా ఎమ్మెల్యేగా గెలుపొందిన దాఖలాలు లేవన్నారు. ఈసారి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఎం జగన్ మోహన్‌రెడ్డి తనను మహిళా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారని అన్నారు. అక్కగా, చెల్లిగా తనను ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ముఖ్యమంత్రిగా జగన్‌ను మరోసారి గెలిపించాల్సిన బాధ్యత ప్రతీ మహిళలపై ఉందని అన్నారు. మహిళలు, వృద్ధులు వద్దకు వెళ్లి వాళ్లను ఆప్యాయంగా పలకరించారు. ఈసారి విజయమ్మను గెలిపించి తీరుతామని మహిళలు నినాదాలు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు బదకల మోహన్‌దాస్ అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, జేసీఎస్ కన్వీనర్లు ఆశి పురుషోత్తమరెడ్డి, సాలిన ఢిల్లీ, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, ఏఎంసీ చైర్మన్ నూతలపాటి బాబూరావు, బదకల పాపయ్య ఉన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ విజయ

ఇచ్ఛాపురం రూరల్: అన్నివర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ అన్నారు. మండపల్లి పంచాయతీ బుడ్డేపుపేట దళితవాడలో రూ.5 లక్షలతో నిర్మించిన ఎస్సీ సామాజిక భవనం ప్రారంభం, మండపల్లిలో జెడ్పీ నిధులు రూ.8 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ పిట్ట రుక్మిణీ, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి సల్ల దేవరాజు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పిట్ట మామయ్య, లోపింటి దీనబంధురెడ్డి, కాళ్ల నారాయణ, బుద్ధ కల్యాణ ఉన్నారు.

విజయానికి కృషి చేయాలి

- మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్



మాట్లాడుతున్న సాయిరాజ్

సోంపేట: త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ పిలుపునిచ్చారు. మామిడిపల్లి సచివాలయం పరిధిలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదేళ్లలో మామిడిపల్లి సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధిని వివరించారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని తెలియజేశారు. ఎంపీపీ నిమ్మన దాస్, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, సర్పంచ్ పాతిన శేషగిరి, ఎంపీటీసీ సభ్యుడు దున్న మాధవరావు, నాయకులు గూడ తాతారావు, సాహుకారి పెద్దబాబు, పాతిన నాని, లింగరాజు, కోట్ని శ్రీనివాస్, దుమ్ము ఢిల్లీరావు, శివరామకృష్ణ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల ఇంటింటి ప్రచారం



గ్రామస్తులతో మాట్లాడుతున్న నాయకులు

కోటబొమ్మాళి: మండలంలోని చీపుర్లపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చారని వివరించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పీఏసీఎస్ చైర్మన్ బాడాన మురళి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ నూక సత్తిరాజు కోరారు. దేశంలోనే ఆదర్శ సీఎంగా జగన్ నిలిచారన్నారు. స్థానిక సర్పంచ్‌నేతింటి అప్పలస్వామి, ఎంపీటీసీ సభ్యుడు బొడ్డు అప్పన్న, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, నాయకులు సింగిపురం వినోద్, దుక్క రామకృష్ణ, కమ్మకట్టు శ్రీనివాసరెడ్డి, వాన ఆసిరినాయుడు, కాళ్ల సంజీవరావు, మెట్ట సింహాచలం, కోతి చిన్నారావు, పంకు సింహాచలం, రాంపాత్రుని శివారెడ్డి, సింగూరు నారాయణరావు, మక్కా నారాయణరావు, బలగ సూర్యారావు, మూల మోహనరావు, హనుమంతు దాలయ్య ఉన్నారు.

ప్రతీ కుటుంబానికి సంక్షేమం



మాట్లాడుతున్న దువ్వాడ శ్రీనివాస్

నందిగాం: ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయా లేదా అనే విషయాన్ని గ్రామ వలంటీర్లు మరోసారి పరిశీలన చేసుకోవాలని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. నందిగాంలో గ్రామ వలంటీర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడచిన ఐదేళ్లలో ప్రతీ కుటుంబానికి సంక్షేమాన్ని చేరువ చేశామన్నారు. సంక్షేమ పథకాలపై మరోసారి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి, జేసీఎస్ ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, ఉప సర్పంచ్ బి.సన్యాశిరావు, కురమాన బాలకృష్ణ, అంబోడి విష్ణు, కె.అజయ్‌కుమార్ ఉన్నారు.

పవర్‌బోర్ ప్రారంభం

కాశీబుగ్గ: మున్సిపాలిటీ 19వవార్డు సూదికొండలోని అంబేడ్కర్‌నగర్‌లో మంచినీటి పవర్ బోర్, ట్యాంకర్‌ను మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు మంగళవారం వార్డు కౌన్సిలర్ శిష్టు బృందావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బడగల బల్లయ్య నాయుడు, పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి, ఒకటో వార్డు ఇన్‌చార్జి దున్న సత్యం, నాయకులు బగాది సింహాచలం, సీపాన ఈశ్వరరావు, పిట్ట భాస్కరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి



భూమి పూజలో పిరియా విజయ తదితరులు

సోంపేట: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సోంపేట మేజర్ పంచాయతీ రాజుగారిపేట వీధిలో రూ. ఐదు లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర చరిత్రలో ఈ ఐదు సంవత్సరాల్లో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి గతంలో జరగలేదన్నారు. దీనికి సోంపేట మేజర్ పంచాయతీలో జరిగిన అభివృద్ధే ఉదాహరణ అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, సర్పంచ్ నగిరి ప్రభావతి, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, ఎంపీటీసీ సభ్యుడు పొడుగు కామేష్, పార్టీ నాయకులు నగిరి బెనర్జీ, రమేష్ ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

ఇచ్ఛాపురం రూరల్: ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం ఎస్.ప్రసాదరావు అన్నారు. సెర్ప్, డీఆర్‌డీఏ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైతు సాధికారిత అమలు బాధ్యత మండల సమైఖ్యలదేనని అన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య భవనంలో వీవోఏలతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పర్యావరణానికి హానికరం పంటలను సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్‌ఎఫ్ డీపీఎం రేవతి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

బోరు పనులకు భూమిపూజ



శంకుస్థాపన చేస్తున్న దేవదాస్‌రెడ్డి

కంచిలి: మంచినీటి సౌకర్యానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నట్లు ఎంపీపీపి పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. జాడుపూడి గ్రామంలో మంచినీటి కొరతను గమనించి రాధాకృష్ణ దేవాలయం ప్రాంగణంలో 15వ ఆర్థిక సంఘం పంచాయతీ నిధులు రూ. 2.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న గ్రామీణ తాగునీటి పథకం బోరు ఏర్పాటుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. స్థానిక సర్పంచ్ పలికల ద్రాక్షాయణి, పార్టీ నాయకుడు జయరాం, ఎంపీటీసీ సభ్యురాలు జామి జయ, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, గ్రామ పెద్దలు పిలక సోమేశ్వరరావు, జామి నూకయ్య ఉన్నారు.

ఒడిశా వెళ్లి.. పింఛన్ అందించి..



కవిటి: కనూర్ వంశీకి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ చింతామణి సాహూ



సోంపేట: బరంపురంలో మోహనరావుకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ అరుణ



కాశీబుగ్గ: పరుశురాంకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ ఉమాపతి

కవిటి: డి.గొనపపుట్టుగ గ్రామానికి చెందిన దివ్యాంగుడు కనూర్ వంశీ ఒడిశా రాష్ట్రంలోని బొరింగి గ్రామంలో ఉంటున్నారు. దీంతో అతనికి ఈ నెలకు మంజూరైన పింఛన్‌ను వలంటీర్ చింతామణి సాహూ మంగళవారం అక్కడకు వెళ్లి అందజేసి ఆదర్శంగా నిలిచారు.

ఆస్పత్రులకు వెళ్లి..

సోంపేట: మామిడిపల్లి బీసీ కాలనీకి చెందిన సైకిల్ మెకానిక్ నౌపడ మోహనరావు అనారోగ్యంతో ఒడిశా రాష్ట్రం బరంపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నెలకు మంజూరైన పింఛన్‌ను గ్రామ వలంటీర్ దున్న అరుణ మంగళవారం అక్కడకు వెళ్లి మోహరావుకు అందజేశారు. అలాగే సిరిమామిడి సచివాలయం పరిధి తోటవూరు గ్రామానికి చెందిన తోట జానకమ్మ శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్స పొందుతుంది. గ్రామ వలంటీర్ సంగీత అక్కడకు వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందించారు.

కాశీబుగ్గ: రెంటికోట గ్రామానికి చెందిన పారిగ పరుశురాం అనారోగ్యంతో పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి చికిత్స పొందుతున్నారు. దీంతో వలంటీర్ దొక్కర ఉమాపతి ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేశారు.

విద్యుత్ మోటార్ పనులకు శంకుస్థాపన



పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రకాష్

కవిటి: గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచినీటి కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని వైఎస్సార్‌సీపీ కవిటి మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ అన్నారు. ఆర్.తొత్తిడిపుట్టుగలో మండల పరిషత్ నిధులు రూ. రెండు లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న విద్యుత్ మోటారు బోరుబావి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఇటీవల ఈ గ్రామానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంలో వారు విద్యుత్ మోటారుతో నడిచే బోరుబావి ఏర్పాటు చేయాలని కోరారు. వారి విజ్ఞప్తి పనులు ప్రారంభించినట్టు ప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సనపల జానకీరావు, ఎంపీటీసీ సభ్యుడు సనపల కృష్ణారావు, వైస్ ఎంపీపీ పి.నేతాజీ, పీఎం తిలక్, పి.సీలాచలం, ఎన్ని అశోక్, పాండవ శేఖర్, ధర్మారావు, రవిప్రధాన్, బద్దాయి మురళి ఉన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

- విజేత బారువ జట్టు



విజేత జట్టు క్రీడాకారులతో నిర్వాహకులు

మందస: సిద్ధిగాం పంచాయతీ పింపిడియా గ్రామంలో 20 రోజులుగా జరుగుతున్న శ్రీరామలింగేశ్వర క్రికెట్ టోర్నమెంట్ మంగళవారంతో ముగిసింది. విన్నర్‌గా బారువ, రన్నర్‌గా పింపిడియా జట్లు నిలిచాయి. కార్యక్రమంలో మన స్నేహం కోసం ఫౌండర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సవర నీలకంఠం మాట్లాడుతూ.. శారీరక దారుఢ్యానికి క్రీడలు ఉపకరిస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఆర్మీ జవాన్ దున్న నవీన్‌కుమార్, ఫౌండేషన్ అధ్యక్షుడు శ్యాం, రామకృష్ణ, రమణ, శంకర్, మణి, అజయ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్సీ నర్తు

కవిటి: విశాఖపట్నంలోని రాడిసన్‌బ్లూ హోటల్‌లో ఏర్పాటు చేసిన విజన్ విశాఖ కార్యక్రమానికి మంగళవారం విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ నర్తు రామారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి పలు అంశాలకు సంబంధించి వినతిపత్రాల్ని అందించారు.

భక్తిశ్రద్ధలతో ద్వాదశ ఆరాధన

మందస: స్థానిక వాసుదేవపెరుమాళ్లు బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి ద్వాదశారాధన భక్తి శ్రద్ధలతో జరిగింది. త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజన చిన్నజీయర్‌స్వామి ప్రధాన శిష్యులు త్రిదండి అహోబిల రామానుజజీయర్‌స్వామి, త్రిదండి దేవనాథ రామానుజజీయర్ స్వామి ఆధ్వర్యంలో వాసుదేవుని సన్నిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొన్నారు.

రైల్వే సిబ్బందికి సత్కారం

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం రేల్వేస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని స్థానిక స్వచ్ఛంద సంస్థ జేసీఐ ఆధ్వర్యంలో మంగళవారం సత్కరించారు. సెల్యూట్ ద సైలెంట్ వారియర్ కార్యక్రమంలో భాగంగా స్టేషన్ మాస్టర్ హెచ్.కె.సాహు, బుకింగ్, రిజర్వేషన్ సూపరింటెండెంట్‌లు ఎ.రమణ, డి.ఎస్.ఎన్.మూర్తిలను దుశ్శాలువతో సత్కరించారు. జేసీఐ ప్రతినిధులు నవీన్‌కుమార్, స్వరూప్‌కుమార్, ఢిల్లేశ్వరరావు, జయదేవ్, పవన్‌కుమార్ గౌరీశంకర్ ఉన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

కంచిలి: జలంత్రకోట పంచాయతీ చిలకలమెట్ట గ్రామ ప్రధాన వీధిలో రూ. 4.5 లక్షల మండల పరిషత్, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో మంజూరైన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి ప్రారంభించారు. పది అడుగుల వెడల్పు, 120 మీటర్ల పొడవుతో పనులు చేయన్నారు.

ఈ-కరస్పాండెన్స్‌పై అవగాహన

టెక్కలి: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఈ-కరస్పాండెన్స్‌పై అవగాహన విద్యార్థులకు కల్పించారు. తొగరాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంగ్లిష్ లెక్చరర్ పి.సీతారాం ఆధ్వర్యంలో ఇంగ్లిష్ నైపుణ్యాలను వివరించారు. ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, లెక్చరర్‌లు బి.ర్యూన్సీ, జి.కసవయ్య ఉన్నారు.

చేయి చేయి కలిపి..చెరువును శుభ్రం చేసి..

ఇచ్ఛాపురం రూరల్: నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు డొంకూరు మత్స్యకార గ్రామస్తులు. స్థానికంగా ఉన్న మంచినీటి చెరువును మంగళవారం గ్రామస్తులంతా శ్రమదానం చేసి పరిశుభ్రం చేశారు.

నీలమణిదుర్గ ఆలయ పునఃప్రతిష్ట

నందిగాం: నందిగాంలోని నీలమణిదుర్గ అమ్మవారు ఆలయం పునఃప్రతిష్ట కార్యక్రమాలు మంగళవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు గోపూజతో పూజలు ప్రారంభించారు.

జాతీయ నాయకుల విగ్రహాల ఆవిష్కరణ

కోటబొమ్మాళి: దేశం కోసం త్యాగాలు చేసిన నాయకులను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోటబొమ్మాళి సబ్ రిజిస్ట్రార్ గురుగుబిల్లి రాజు అన్నారు. కోటబొమ్మాళి హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు, స్వామి వివేకానంద, జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాలను మంగళవారం విగ్రహదాతలతో కలిసి ఆవిష్కరించారు. విగ్రహదాత సునరాపు చంద్రోశేఖర్ శర్మ, హెచ్‌ఎం డబ్బీరు గోవిందరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పాఠశాల వార్షికోత్సవం

ఇచ్ఛాపురం రూరల్: ధర్మపురం ఉన్నత పాఠశాల వార్షికోత్సవం మంగళవారం ఉత్సాహంగా జరిగింది. ప్రధానోపాధ్యాయుడు ఎస్.విశ్వనాథం మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సర్కారు బడులు రూపుదిద్దుకున్నాయన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

ప్రకృతి వ్యవసాయంతో లాభదాయకం

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రకృతి వ్యవసాయంతోనే అత్యధిక లాభాలు సాధ్యమని ఏపీఎం జాంబవతి, మహిళా సమైఖ్య అధ్యక్షురాలు జల్లు ఉషారాణి అన్నారు. మండల మహిళా సమైఖ్య ఆధ్వర్యంలో రైతు సాధికార సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీ నిధితో ఒప్పంద కార్యక్రమంపై మంగళవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు.